ప్రత్యక్ష సాక్షి

RNI No.APTEL/2011/38267

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ప్రత్యక్ష సాక్షి దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ ప్రాంతంలోని అన్ని జిల్లాలు మరియు నియోజకవర్గాల నుంచి పనిచేయటకు విలేకరులు కావలెను. ప్రశ్నించే తత్వంతో పాటు నిజాన్ని నిర్భయంగా రాయగలిగే సత్తా ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించండి : సెల్ : 99892 88546

సంపుటి : 16 సంచిక : 111 గురువారం 12-11-2026

ఎడిటర్ : కందుకూరి పరమేశ్వర్‌రావు, M.A. పేజీలు : 4 వెల : రూ2/-

విద్య ద్వారానే సమాజ అభివృద్ధి : ఉప ముఖ్యమంత్రి భట్టి



సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

విద్య ద్వారానే సమాజంలో సమగ్ర అభివృద్ధి సాధ్యమని, తెలంగాణలో పుట్టిన ప్రతి బిడ్డకు నాణ్యమైన విద్య అందించి ప్రపంచ స్థాయిలో పోటీపడేలా తీర్చిదిద్దడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు.ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయక త్వంలోని ప్రజా ప్రభుత్వం విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతోం దని తెలిపారు.వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ప్రత్యేక చొరవతో బుధవారం కాజీపేటలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో రూ. 10 కోట్ల వ్యయంతో నిర్మించనున్న తెలంగాణ పబ్లిక్ స్కూల్ భవనానికి భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశం ఉద్దేశించి ఉప ముఖ్యమంత్రి మాట్లాడు తూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధి కారంలోకి వచ్చిన తర్వాత సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్యా, ఉపాధి పరిస్థితులపై సమగ్ర అధ్యయనం చేసేందుకు సోషియో ఎకనామిక్ అండ్ పొలిటికల్ ఎంప్లాయ్‌మెంట్ సర్వే నిర్వహించిందని తెలి పారు. ఈ సర్వే విశ్లేషణలో సమాజంలోని కుటుంబాలు, కులాలు, వర్గాలు అభివృద్ధి చెందడానికి విద్యే ప్రధానమైన సాధనమని స్పష్టమైందన్నారు. రాహుల్ గాంధీ ఆలోచనలకు అనుగుణంగా విద్యకు అత్యం త ప్రాధాన్యతనిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుందని పేర్కొన్నారు. తెలంగాణను దేశంలోనే కాకుండా ప్రపంచం లోని అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడే స్థాయికి తీసుకెళ్లాలనే సంకల్పంతో విద్యారంగంలో పటిష్టమైన పునాదులు వేస్తు న్నామని చెప్పారు. ఇందులో భాగంగా మహాత్మాగాంధీ ప్రారంభించిన 'యంగ్ ఇండి యా' పత్రిక స్ఫూర్తితో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడె న్షియల్ స్కూల్స్‌ను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 105 పాఠశాలలకు ఒకేసారి అనుమతులు మంజూ రు చేశామని, ఒక్కో పాఠశాలకు సుమారు రూ.200 కోట్ల వ్యయంతో 20 నుంచి 25 ఎకరాల విస్తీర్ణంలో అంతర్జా తీయ ప్రమాణాలతో నిర్మాణా లు చేపడుతున్నామని వివరిం చారు.ఈ పాఠశాలల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓసీ వర్గాలకు చెందిన విద్యార్థులం దరూ ఒకే ప్రాంగణంలో కలిసి చదువుకు నేలా ప్రత్యేక విద్యావిధానాన్ని రూపొందిం చామని చెప్పారు.

ఆంగ్ల మాధ్యమ బోధన, ఆధునిక సదుపాయాలు, విద్యార్థులతో పాటు బోధన, బోధనేతర సిబ్బందికి వసతి సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. ఒకటో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ఒకే ప్రాంగణంలో నాణ్య మైన విద్యను అందించి సమానత్వం, సామాజిక సమైక్యత, సోదరభావం పెంపొందించేలా ఈ విద్యా సంస్థలను తీర్చిదిద్దుతామని వెల్లడించారు.అదే విధంగా ప్రతి శాసనసభ నియోజకవర్గానికి ఒక తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ప్రీ ప్రైమరీ నుంచి 12వ తరగతి వరకు విద్య అందించే ఈ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం, డిజిటల్ విద్యాబోధన, ఆధు నిక తరగతి గదులు, శిక్షణ పొందిన ఉ పాధ్యాయులు, రవాణా సదుపాయాలు కల్పి స్తామన్నారు.విద్యార్థులకు యూని ఫామ్‌లు, షూస్, టైలు, పుస్తకాలు, నోట్‌బుక్స్, స్కూల్ బ్యాగులు ఉచితంగా అందిస్తా మని వివరించారు.తెలంగాణ పబ్లిక్ స్కూల్స్‌ను సెమీ రెసిడెన్షియల్ విధానంలో నిర్వహిస్తామని, విద్యార్థులకు ఉ దయం అల్పాహారం, మధ్యా హ్న భోజనం పాఠశాలలోనే అందిస్తామని చెప్పారు. వైద్య నిపుణుల సూచనలతో రూపొం దించిన అల్పాహారంలో వారా నికి ఆరు రోజులు పౌష్టికా హారం, ప్రత్యామ్నాయ రోజుల్లో పాలు, రాగిజావ అందించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపా రు. పాఠశాల ముగిసిన తర్వాత విద్యార్థులను ప్రభు త్వ రవాణా సదుపాయంతో తిరిగి వారి ఇళ్లకు చేర్చుతా మని పేర్కొన్నారు.పిల్లలు విద్యతో పాటు తల్లిదండ్రులతో కుటుంబ అనుబంధాన్ని కూడా కొనసా గించాలనే ఉద్దేశంతోనే సెమీ రెసిడెన్షియల్ విధానాన్ని తీసు కొచ్చామని భట్టి విక్ర మార్క వివరించారు. రాత్రి వేళల్లో కుటుంబ సభ్యులతో గడుపుతూ,పగటిపూట అత్యు త్తమ విద్యా సదుపాయాలను పొందేలా ఈ విధానం ఉప యోగపడుతుందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాల ల్లో చదువుతున్న సుమారు 27 లక్షల మంది విద్యార్థులకు ఉదయం అల్పాహార పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించిందని తెలిపారు. ప్రభుత్వ, జిల్లా పరిషత్, మున్సిపల్, రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులందరికీ పరిశు భ్రమైన వాతావరణంలో కేంద్రీకృత వంటశాలల ద్వారా పౌష్టికా హారం అందించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. విద్యార్థుల ఆరోగ్యం, విద్యా ప్రమాణాలు మెరుగు పడటం తో పాటు పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు నాణ్యమై న విద్య అందుబాటులోకి రావడమే ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నా రు.విద్యారంగంలో ప్రభుత్వం చేపడుతున్న ఈ సంస్కర ణలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాలు, నాయకులు కృషి చేయాలని ఉప ముఖ్య మంత్రి పిలుపునిచ్చారు. తెలంగాణలో పుట్టిన ప్రతి బిడ్డకు నాణ్యమైన విద్య అందించి భవిష్యత్తులో ప్రపంచాన్ని శాసించే స్థాయికి ఎదిగేలా చేయడమే ప్రభుత్వ సంకల్పమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, శాసనమండలి సభ్యులు బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, కుడా చైర్మన్ గుండు సుధారాణి, డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్, టీజీఎన్ పీడీసీఎల్ ఎండీ వరుణ్ రెడ్డి, పోలీస్ కమిషనర్ శ్వేత, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతి నిధులు,నాయకులు, కార్యక ర్తలు, వివిధ శాఖల అధికారు లు తదితరులు పాల్గొన్నారు.





ఉప ముఖ్యమంత్రి భట్టి విక్ర మార్కను.. తన స్వగృహానికి ఆహ్వానించిన డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి

సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

హనుమకొండ జిల్లాలో వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపన ల నిమిత్తం విచ్చేసిన తెలంగా ణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షు లు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మర్యాద పూర్వకంగా హనుమకొండలోని రామకృష్ణ కాలనీలో ఉన్న తన స్వగృ హానికి ఉ ప ముఖ్యమంత్రిని సాదరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా వారిని శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందించారు.



న్యాయం చేయండి అంటే అక్రమ అరెస్టులు చేస్తారా..

ప్రజారాజ్యం పేరుతో పేదల జీవితాలతో చెలగాటమా... ఇది నీకు మంచిది కాదు.. రాజేందర్ రెడ్డి.. అని హెచ్చరించిన.. మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ మాజీ ఎమ్మెల్యే దాస్యం..



సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

కాజీపేట వైఎస్సార్ నగర్ గుడిసెవాసులకు పట్టాలు ఇవ్వాలని అడిగినందుకు బీఆర్ఎస్ నాయకులను, గుడిసెవాసులను అర్ధరాత్రి అక్రమంగా అరెస్ట్ చేయడం దారుణం..కాజీపేటలోని వైఎస్సార్ నగర్‌లో దశాబ్దా లుగా నివసిస్తున్న నిరుపేద గుడిసెవాసులకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని, వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేసి నందుకు బీఆర్ఎస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను పోలీసులు అర్ధరాత్రి వేళ అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళ లు,పేదల అరెస్ట్ అత్యంత హేయం. ఉప ముఖ్య మంత్రి పర్యటన నేపథ్యంలో శాంతి యుతంగా తమ హక్కుల కోసం ప్రశ్నించిన పేద గుడిసె వాసులను, మరీ ముఖ్యంగా మహిళలను పోలీసులు అర్ధరాత్రి ఇళ్లలోకి చొరబడి అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య విరుద్ధం..ఇదా ప్రజా పాలనా కాదు రాక్షస పాలన అంటూ ఆయన విమర్శించారు.ఎన్ని కల ముందు పేదలకు ఇళ్ల పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, నేడు ఆ హామీని నెరవేర్చాలని అడిగితే అక్రమ అరెస్టులతో ప్రతిపక్ష నాయకులపై కేసులు అక్రమ అరెస్టుల. ..ఇదా పేదల ప్రభుత్వం అని చెప్పుకొన్న కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహా రించే తీరు అని దుయ్య బట్టారు. దశాబ్దాలుగా వైఎస్సార్ నగర్‌లో తలదాచు కుంటున్న పేదల భూములపై కన్నేసిన కబ్జాదారులకు అధికార పార్టీ నాయకులు అండగా నిలుస్తున్నారని, పేదలను ఖాళీ చేయించే కుట్రలను బీఆర్ఎస్ పార్టీ ఎట్టిపరిస్థితుల్లోనూ సహించ దని స్పష్టం చేశారు.అక్రమంగా అరెస్ట్ చేసిన బీఆర్ఎస్ నాయ కులను, వైఎస్సార్ నగర్ మహి ళలను,కాలనీవాసులను పోలీ సులు తక్షణమే బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

ఆరు గ్యారంటీలు అమలు చేసి తీరుతాం

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్..



స్వామి ప్రత్యక్ష సాక్షి జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్

గ్రామాల అభివృద్ధిని ఆకాం క్షిస్తూ రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి కాంగ్రెస్ పార్టీలోకి సర్పం చులు రావడం సంతోష కరమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. బుధవారం జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం దమ్మన్న పేట సర్పంచ్ ముదాం గౌతమి జానారెడ్డి, ఆత్మ కూరు గ్రామ సర్పంచ్ దమ్మన్నపేట గ్రామంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా కండువాలు కప్పి మంత్రి లక్ష్మణ్ కుమార్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ గత ప్రభుత్వ కాలంలో ఏనాడు ప్రజా సమస్యలు పట్టించు కోలేదని అన్నారు. 2014 నుండి 2023 వరకు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం నేనే రాజు లం మేమే మంత్రులం అన్న చందంగా వ్యవహరించారని అన్నారు. బీఆర్ఎస్ పాలన గమనించిన ప్రజలు మార్పు కోరి ప్రజా ప్రభుత్వానికి అవకాశం కల్పించాలని మంత్రి తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 6 గ్యారంటీలను అమలు చేసి తీరుతామని మంత్రి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. రెండు గ్రామాల ప్రజల సర్పంచులు అభివృద్ధిని ఆకాంక్షించి కాంగ్రెస్ పార్టీలోకి రావడాన్ని ఆహ్వానిస్తున్నామని మంత్రి తెలిపారు. రెండు గ్రామాల అభివృద్ధికి తన వంతుగా 100% కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు సంక్షేమ పథకాలు అమలుకు ప్రత్యేక చొరవ తీసుకుంటానని మంత్రి తెలిపారు.

అంతకు ముందు గొల్లపెల్లి మండలం రంగధాంపల్లి గ్రామంలో నడిమెట్ల మౌనిక మహేష్ లకు మంజూరైన ఇందిరమ్మ ఇంటిని మంత్రి ప్రారంభించారు.

రంగధాంపల్లి గ్రామానికి చెందిన పెద్దూరి శంకరయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా శంకరయ్యను మంత్రి లక్ష్మణ్ కుమార్ పరామర్శించారు. ఈకార్యక్రమంలో గొల్లపెల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బీమా సంతోష్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు నిశాంత్ రెడ్డి, మాజీ సింగల్ విండో చైర్మన్ కటారి చంద్రశేఖర్ రావు, రంగధాపల్లి సర్పంచ్ జేల్లా అఖిల అనిల్ కుమార్ తో పాటు గొల్లపెల్లి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

తెలంగాణా పబ్లిక్ స్కూల్ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శంకుస్థాపన.. కార్యక్రమంలో గుండు సుధారాణి

ప్రత్యక్ష సాక్షి రంగశాయిపేట

వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లోని కాజీపేటలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన తెలంగాణ పబ్లిక్ స్కూల్ కు బుధవారం రోజున ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టు విక్రమార్క శంకుస్థాపన చేసిన కార్యక్రమంలో పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీ శ్రీ బసవరాజు సారయ్య గార్లతో కలిసి కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ చైర్ పర్సన్, మాజీ రాజ్యసభ సభ్యురాలు, జి డబ్ల్యూ ఎం సి మాజీ మేయర్ గుండు సుధారాణి పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్, కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎన్ శ్వేత, జి డబ్ల్యూ ఎం సీ కమిషనర్ వెంకన్న లతోపాటు వరంగల్ డిసిసి అధ్యక్షులు మహమ్మద్ అయూబ్,



హనుమకొండ డిసిసి అధ్యక్షులు ఇనుగాల వెంకట్రాంరెడ్డి, ప్రియాంక గాంధీ ఆల్ ఇండియా సంఘటన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు బిల్లా శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు పూర్ణచందర్, ఆకుతోట శిరీష్, పాలకుర్తి సుమన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి..



పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి

మందమర్రి పట్టణంలో సింగ రేణి హై స్కూల్ గ్రౌండ్లో మనో వికాస స్కూల్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి కార్యక్రమం జాతీయ విద్యా దినోత్సవం మైనార్టీ సంక్షేమ దినోత్సవం, భారతదేశం మొట్టమొదటి విద్యాశాఖ మంత్రి, స్వాతంత్ర సమరయోధుడు, అసలు పేరు మొహినద్దీన్ హైమద్, అబుల్ కలాం అనేది ఆయన బిరుదు,ఆజాద్ ఆయన కలం పేరు భారతదేశ స్వాతంత్ర సంగ్రామం లో కీలక పాత్ర పోషించాడు,మహాత్మా గాంధీ ప్రారంభించిన సహాయక నిరాకరణ సంగ్రామం ఉద్యమం, 1920లో జాతీయ కాంగ్రెస్ పార్టీలో చేరినాడు, ఖిలాఫత్ ఉద్యమం,ఉప్పు సత్యాగ్రహం, కిట్టు ఇండియా ఉద్యమం,లో పాల్గొని 10 సంవత్సరాలు జైలు పాలైనాడు, స్వాతంత్రం అనంతరము దేశంలో 11 సంవత్సరాలు విద్యామంత్రిగా పని చేసినాడు, హల్ హిలాల పత్రిక రచించినాడు, భారతదేశంలో అభివృద్ధి పరచడానికి సహకారాలు అందించాడు. ఈ కార్యక్రమంలో మందమర్రి ముస్లిం మైనార్టీ నాయకులు ఎం.డి యాకూబ్, ఎం.డి షరీఫ్, ఇమామ్ సాబ్ ముజఫర్ హుస్సేన్,ఎండి నిజాం, ఎం.డి సుకుర్, ఎం,డి జాఫర్,ఎం.డి రహమత్ ఖాన్, ఎం.డి ఇసాక్, ఎం.డి కాజా, మనోవికాస్ స్కూల్ పిల్లలు,పాల్గొన్నారు.

కస్టమర్లే తమకు దేవుళ్ళు..

మేనేజర్ కంకణాల కిషోర్ కుమార్...

సుల్తానాబాద్ యూనియన్ బ్యాంకులో ఘనంగా 108వ వార్షికోత్సవ వేడుకలు



ప్రత్యక్ష సాక్షి , సుల్తానాబాద్

కస్టమర్లే తమకు దేవుళ్ళని, వారికి సేవలు అందించడమే తమ లక్ష్యం అని పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ కంకణాల కిషోర్ కుమార్ అన్నారు , బుధవారం సుల్తానాబాద్ బ్రాంచ్ లో 108వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, కస్టమర్లకు మిఠాయిలు పంచారు, అనంతరం మేనేజర్ కిషోర్ కుమార్ మాట్లాడుతూ 1919 లో స్థాపించిన ఇండియన్ బ్యాంకు సేవలను పూర్తిస్థాయిలో వినియోగదారులకు అందించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు, ఈ కార్యక్రమం లో బ్యాంకు సిబ్బంది సాగర్, రవీందర్, అజయ్, సాగర్ , భాస్కర్ , శ్రీధర్ , శ్రీలేఖ, మన్విత తో పాటు కస్టమర్లు పాల్గొన్నారు.

తెలంగాణకు 20వేల కోట్ల తక్షణ కరువు సహాయం అందించాలి..

కేంద్రం ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలి..

సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు



సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్న తీవ్ర కరువు పరిస్థితుల దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పం దించి రూ. 20,000 కోట్ల తక్షణ కరువు సహాయం అందించాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ఎదుట సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అధ్యక్షతన జరిగిన ఈ ధర్నా కార్యక్రమంలో తక్కళ్ల పల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ పట్ల కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న పక్షపాత వైఖరిని వెంటనే విడనాడాలని, రాష్ట్ర కరువు నివారణకు ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీని ప్రకటించాలని డిమాండ్ చేశారు. కరువు కాలంలో పేద, మధ్యతరగతి ప్రజలను ఆదుకునేందుకు రేషన్/ చౌక డిపోల ద్వారా 14 రకాల నిత్యావసర వస్తువులను ఉచితంగా లేదా రాయితీ ధరలకు సరఫరా చేయాలి. పంటలు ఎండిపోయి అప్పుల ఊబిలో కూరుకు పోయిన రైతులకు తక్షణ నష్టపరిహారం చెల్లించి, వ్యవసాయ రంగాన్ని ఆదుకోవాలన్నారు.క్షేత్రస్థాయిలో పంటల పరిస్థితులను పరిశీలించకుండా కేవలం గణాంకాల ఆధారంగా కరువు మండలాలను ప్రకటించడం సరైన విధానం కాదన్నారు. ఇది రైతుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని స్పష్టం చేస్తోందని పేర్కొన్నారు.

రైతులు వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి సాగు చేసిన వరి, పత్తి, మొక్క జొన్న పంటలు నీరు లేక ఎండిపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని తెలిపారు. అప్పులు చేసి వ్యవసాయం చేసిన రైతులు పెట్టుబడులు కూడా తిరిగి రాక అప్పుల ఊబిలో చిక్కు కుంటున్నారని అన్నా రు.పంటల వారీగా నష్టపరి హారం అందించాలని, వరి పంటకు ఎకరానికి రూ.30,00 0, పత్తి పంటకు ఎకరానికి రూ.50,000, మొక్కజొన్న పంటకు ఎకరానికి రూ.50,00 0 చొప్పున, పూర్తిగా లేదా తీవ్రంగా పంట నష్టపోయిన రైతులకు తక్షణమే నష్టపరి హారం అందించాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులను కూడా గుర్తించి ప్రభుత్వ సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదు నూరి జ్యోతి, రాష్ట్ర సమితి సభ్యులు సిరబోయిన కరు ణాకర్, ఆదరి శ్రీనివాస్, మండ సదాలక్ష్మి, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, జిల్లా నాయకులు ఎన్. అశోక్ స్టాలిన్, ఉట్కూరి రాములు, కర్రె లక్ష్మణ్, నేదునూరి రాజమౌళి, బాషబోయిన సంతోష్, కొట్టెపాక రవి, జక్కు రాజు గౌడ్, వేల్పుల సారంగ పాణి, మాలోతు శంకర్ నాయక్, కొట్టె వెంకటేష్, కండె నర్సయ్య, గుంటి రాజేందర్, రాసమల్ల దీనా, భూక్య స్వరూప తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కె. ఆర్. నాగరాజు..



సాయి...ప్రత్యక్ష సాక్షి వరంగల్ ప్రతినిధి

పర్వతగిరి మండలం గడ్డపార తండాకు చెందిన భూక్యా భీమా వినోద్ కుమార్తె చామంతి, రాజ్ కుమార్‌ల వివాహ వేడుక ఆశాలపల్లి గ్రామంలోని కూచన ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డితో కలిసి హాజరయ్యారు.ఈ సంద ర్భంగా నూతన వధూవరులు చామంతి, రాజ్ కుమార్‌లను ఆశీర్వదించి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో నిండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్ర మంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కల్లెడ పాక్స్ చైర్మెన్ పిన్నింటి అనిల్ రావు, జిల్లా ఎస్సిసెల్ చైర్మెన్ సిలువేరు శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ బానోత్ సింగులాల్, ముడెత్తుల సర్పంచ్ లకు,తూర్పు తండ మాజీ సర్పంచ్ బానోత్ రవి, గుగులోత్ తండ మాజీ సర్పంచ్ భుక్య మోతీలాల్, గడపర్తి తండ మాజీ ఎంపీటీసీ భుక్య భాస్కర్,మండల ముఖ్య నాయకులు,డివిజన్ అధ్యక్షు లు,చైర్మన్లు,సర్పంచులుసీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్..

డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్

జగిత్యాలజిల్లామెట్‌పల్లి బుధవారం మెట్ పల్లి మండలం సత్తక్కపల్లి గ్రామంలో 12 లక్షలతో నూతనంగా నిర్మించబోయే అంగన్వాడీ భవన నిర్మాణానికి మరియు చెర్ల కొండాపూర్ గ్రామంలోని పాఠశాల లో 5 లక్షల రూపాయలతో నిర్మించబోయే కిచెన్ షెడ్ నిర్మాణనికి భూమి పూజ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అధికారులు బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



శ్రీ శివాలయంలో వైభవంగా ఆకాశదీపం వేడుకలు..

కార్తీక మాసం... దీపదానం చేస్తున్న దంపతులు..

పెద్ద ఎత్తున పాల్గొంటున్న దంపతులు, భక్తులు..





ప్రత్యక్ష సాక్షి ,సుల్తానాబాద్

సుల్తానాబాద్ పట్టణంలోని శ్రీ శివాలయం లో నిర్వహిస్తున్న ఆకాశదీపం వేడుకల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకుంటున్నారు... ఆశ్వీజ పౌర్ణమి నుండి 15 రోజుల క్రితం ప్రారంభమైన ఈ ఆకాశదీపం వేడుకలు కార్తీక పౌర్ణమి వరకు ఈ వేడుకలు జరుగుతాయి, చైర్మన్ అల్లంకి సత్యనారాయణ భాగ్యలక్ష్మి , అర్చక దంపతులు వల్లకొండ మఠం రమేష్ శైలజ దంపతుల ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ వేడుకల్లో దంపతులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారు, ఈ సంవత్సరం మొదటిసారి ఆకాశదీపం ఏర్పాటు చేయడం ఎంతో సంతోషంగా ఉందని భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు, ప్రతిరోజు సాయంత్రం 6:00 నుండి 6:30 వరకు ప్రత్యేక పూజలు అనంతరం ఆకాశ దీపాన్ని పైకి ఎక్కించి పూజలు చేయడం జరుగుతుంది..

అలాగే కార్తీక మాసంను పురస్కరించుకొని పూజారి వల్ల కొండ మఠం రమేష్ శైలజ దంపతులకు దంపతులు దీప దానం చేస్తున్నారు, ఈ వేడుకల అనంతరం నగునూరి ప్రసాద్, ఎల్లంకి వైకుంఠం ఆధ్వర్యంలో భగవద్గీత పారాయణం జరుగుతుంది, తదుపరి భక్తులకు స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేస్తున్నారు....

సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్ బాబుకు శేరి సతీష్ రెడ్డి కృతజ్ఞతలు..



ఎమ్.లక్ష్మి - ప్రత్యక్ష సాక్షి (కూకట్‌పల్లి)

ఉమ్మడి కేపీహెచ్‌బీ డివిజన్‌లో హౌసింగ్ బోర్డు లేఔట్‌లో పాఠశాల కోసం కేటాయించిన స్థలాన్ని అధికారికంగా ప్రభుత్వ పాఠశాల స్థలంగా గుర్తించేలా చర్యలు చేపట్టిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకి శేరి సతీష్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ స్థలాన్ని ప్రభుత్వ పాఠశాల అవసరాలకు వినియోగించేలా అధికారిక చర్యలు తీసుకోవాలని మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన పేర్కొన్నారు. మంత్రి స్పందించి ముఖ్యమంత్రి తో చర్చించి, సంబంధిత అధికారులను ఆదేశించడం ద్వారా ప్రభుత్వ పాఠశాల స్థలంగా గుర్తించే ప్రక్రియకు ముందడుగు పడిందని తెలిపారు.

బీఆర్ఎస్ పాలనలో ఎన్టీఆర్ పేరుతో పాఠశాల నిర్మిస్తామని డబ్బులు వసూలు చేసి, పిల్లర్లు వేసి పనులను అసంపూర్తిగా వదిలేశారని సతీష్ రెడ్డి ఆరోపించారు. పదేళ్ల కాలంలో పాఠశాల నిర్మాణాన్ని పూర్తిచేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావడానికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు.

అప్పటి కార్పొరేటర్ ఆధ్వర్యంలో చేపట్టిన నిర్మాణానికి ఏయే అనుమతులు తీసుకున్నారో, ఎంత మొత్తం వసూలు చేశారో, ఎంత ఖర్చు చేశారో ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ స్థలంలో అధికారిక అనుమతులు లేకుండా ప్రైవేటు వ్యక్తులు నిర్మాణాలు చేపట్టడం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వ స్థలం ప్రజల ఆస్తి. దానిని ఎవరూ తమ సొంత జాగీరుగా భావించకూడదు. పాఠశాల నిర్మాణానికి విరాళాలు ఇవ్వాలనుకునేవారు సంబంధిత ప్రభుత్వ శాఖను సంప్రదించి, అధికారికంగా సహకరించాలి. నిర్మాణ పనులు ప్రభుత్వ పర్యవేక్షణలో, పారదర్శక విధానంలో జరగాలి" అని ఆయన స్పష్టం చేశారు.

పాఠశాలకు పేరు పెట్టడం కంటే విద్యార్థులకు నాణ్యమైన విద్య, పూర్తిస్థాయి భవనం, అవసరమైన మౌలిక వసతులు కల్పించడమే ముఖ్యమని పేర్కొన్నారు. ఈ స్థలంలో ప్రభుత్వ పాఠశాల నిర్మాణాన్ని పూర్తిచేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ప్రజల ఆస్తుల పరిరక్షణకు, ప్రభుత్వ విద్య బలోపేతానికి స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, మంత్రి శ్రీధర్ బాబు కి మరోసారి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, ఉమ్మడి కెపిహెచ్బి డివిజన్ మాజీ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్, కూకట్పల్లి నియోజకవర్గ క్రిస్టియన్ మైనార్టీ సెల్ కన్వీనర్ మేకల మైఖేల్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు పంతిని విద్యార్థులు..



ప్రత్యక్ష సాక్షి రంగశాయిపేట

రాష్ట్రస్థాయి హాకీ పోటీలు 14 సంవత్సరాల బాలికల విభాగంలో ఉమ్మడి నిజాంబాద్ జిల్లాలోని కామారెడ్డి యందు ఈనెల 13 14 15 తేదీ లలో జరుగును. ఈ పోటీలకు ఉమ్మడి వరంగల్ జిల్లా జట్టుకు పంతిని విద్యార్థులు ఎంపికయ్యారు ఈ పోటీల ఎంపికలు 30 సెప్టెంబర్ 2026 తేదీన వరంగల్ లోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ నందు ఉమ్మడి వరంగల్ జిల్లా హాకీ క్రీడా ఎంపికలు జరిగినవి. ఈ క్రీడల్లో వివిధ పాఠశాల నుండి సుమారు 400 మంది క్రీడాకారులు పాల్గొన్నారు ఈ హాకీ గేమ్ 14 సంవత్సరాల మరియు 17 సంవత్సరాల బాలబాలికల విభాగాలలో జరిగాయి. ఈ పోటీలలో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల పంతిని కి చెందినటువంటి విద్యార్థులు చక్కటి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరిలో 14 సంవత్సరాల విభాగంలో బుల్లె ప్రసన్న, ఉడుతల కస్తూరి, లకావత్ అనూష, ఎంపికయ్యారు వీరిని పాఠశాలలో ఈరోజు గ్రామ సర్పంచ్ అర్జునపల్లి శ్రీరామ్ భూపాల్, గ్రామపెద్దలు మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పులి ఆనందం వ్యాయామ ఉపాధ్యాయులు కుండె కిరణ్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గుడికందుల సమ్మయ్య, చందు మాధురి, వసంత స్వాతి తదితరులు అభినందించారు.

అందుబాటులోకి గాయత్రి బ్యాంకు సేవలు..

ఏ జి ఎం లు తిరుపతి, అరుణ్ కుమార్



(ప్రత్యక్ష సాక్షి, మల్లాపూర్)

మల్లాపూర్ మండల కేంద్రంలో గాయత్రి బ్యాంకు యజమాన్యం ఆధ్వర్యంలో బుధవారం రోజున గాయత్రి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు నూతన బ్రాంచ్ ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా బ్యాంకు ఏజీఎం లు బింగి తిరుపతి, ఆర్ కె వి అరుణ్ కుమార్ సంయుక్తంగా గ్రామ ప్రజలకి గాయత్రి బ్యాంకు సేవలు అందుబాటులోకి వస్తున్నాయని ,ఈ సందర్భంగా ప్రజలకు మరిన్ని సేవలు అందుబాటులోకి తీసుకురావడానికి సంతోషిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ బ్రాంచ్ హెడ్ బోండ్ల మధు, మెట్పల్లి బ్రాంచ్ హెడ్ శివకుమార్, అలాగే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్, ఉప సర్పంచ్ గడ్డం సోమారెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ఎలాల జలపతి రెడ్డి,మండలానికి సంబంధించిన వివిధ పార్టీల నాయకులు, ప్రముఖులు గాయత్రి బ్యాంకు సిబ్బంది కిరణ్, వెంకట సాయి, కృష్ణ, విశాల్ ,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి కంపెనీ స్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభించిన జిఎం రాధాకృష్ణ

డి ఆర్ స్వామి ప్రత్యక్ష సాక్షి రామకృష్ణాపూర్

రామకృష్ణాపూర్ కాగార్ స్టేడియంలో సింగరేణి కంపెనీ స్థాయి క్రికెట్ పోటీలను బుధవారం మందమర్రి జిఎం రాధా కృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ క్రీడాకారులు తమ ప్రతిభను కనబరిచి క్రికెట్ లో కోల్ ఇండియా స్థాయిలో రాణించాలన్నారు. కోల్ ఇండియా స్థాయిలో పాల్గొని సింగరేణి సంస్థకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ శైలేంద్ర సత్యనారాయణ సిఎంఓఏ ఐ అధ్యక్షులు రమేష్ సింగరేణి అధికారులు, ఏఐ టియుసి నాయకులు క్రీడాకారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

మట్టి తింటున్నాడు.. ప్రమాదమా?



మా బాబుకు మూడేండ్లు. యాక్టివ్‌గా ఉంటాడు. అల్లరి ఎక్కువే! బాగా చీదర కూడా చేస్తుంటాడు. మట్టి తింటున్నాడు. పైగా కింద పడిన పదార్థాలు కూడా తింటుంటాడు. భోజనం చేయడు. ఇప్పటికీ పాలు తాగుతాడు. ఎంత ప్రయత్నించినా పాలు మానడం లేదు. రోజుకు ఆరుసార్లు బాటిల్ పాలు తాగుతాడు! అన్నిటికన్నా ముఖ్యంగా మట్టి తినడం ఏదైనా ప్రమాదమా? సలహా ఇవ్వగలరు?

మీ అబ్బాయికి మూడేండ్లు అని చెబుతున్నారు. ఇంకా పాలు తాగుతున్నాడనిఅంటున్నారు. బిడ్డకు మొదటిఆరు నెలలు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి. తర్వాతి ఆరు నెలలు క్రమంగా తల్లిపాలు తగ్గిస్తూ ఘన పదార్థాలు ఇవ్వాలి. రెండేండ్ల వయసు వచ్చే దాకా పిల్లలకు తల్లిపాలు ఇవ్వొచ్చు. అదనంగా 250 మిల్లీలీటర్ల కన్నా ఎక్కువగా పాలు ఇవ్వకూడదు. పాలు అధిక మోతాదులో తీసుకోవడం వల్ల బిడ్డకు ఆకలి వేయదు. ఫలితంగా ఆహారం తీసుకోడు. దీంతో బిడ్డ ఎదుగుదలకు అవసరమయ్యే విటమిన్లు, ఐరన్ లాంటి పోషకాలు లభ్యంకావు. బిడ్డకు పోషకాల నూన్యతఏర్పడుతుంది. మీబిడ్డ విషయంలో మట్టితినడం, కిందపడిన పదార్థాలు తినడం చేస్తున్నారని చెప్పారు. దీనిని పైకా అంటారు. 'ఐరన్ డెఫిషియెన్సీ– ఎనీమియా' ఉన్న పిల్లల్లో ఈ తరహా లక్షణాలు కనిపిస్తాయి. ఐరన్ లోపం వల్ల ఈ తరహా ప్రవర్తన కలుగుతుంది. మీ బిడ్డ విషయంలో ఎనీమియా ఉన్నదని నా అనుమానం. వెంటనే పీడియాట్రీషియన్‌ని సంప్రదించండి. అదేవిధంగా పాలు ఎక్కువగా తాగడం వల్ల మలబద్ధకం సమస్య కూడా తలెత్తుతుంది. మీరు మీ బిడ్డకు ఇచ్చే పాలు తక్షణం గణనీయంగా తగ్గించాల్సి ఉంటుంది. అంటే పాల పరిమాణం రోజుకు 250 మిల్లీలీటర్లకు మించకుండా చూసుకోండి. ఉదయం, సాయంత్రం చిన్నగ్లాసెడు చొప్పున పాలు ఇవ్వండి. దీంతోపాటు పోషక విలువలు ఉన్న ఆహార పదార్థాలు ఇవ్వండి. అన్నం, కూరగాయలు, పెరుగు, మాంసాహారులైతే మటన్, చికెన్, గుడ్డు తదితర పదార్థాలు తగిన మోతాదులో బిడ్డకు అందివ్వండి. ఐరన్ పెరగడానికి వైద్యులు సిరప్ కూడా ఇస్తారు. అంతేకాకుండా ఐరన్ సమృద్ధిగా లభించే కాయగూరలు తినాలి. మాంసాహారులైతే మటన్, లివర్ లాంటివి పిల్లలకు పెట్టాలి. అలాగే హిమోగ్లోబిన్ టెస్ట్ చేయించండి. వైద్యుడి సలహా మేరకు ముందుకువెళ్లండి.

ప్రొటీన్లు మోతాదు దాటొద్దు



మన శరీర నిర్మాణంలో, ఆరోగ్యంలో ప్రొటీన్లు కీలకపాత్ర పోషిస్తాయి. తగిన మోతాదులో ప్రొటీన్లు తీసుకోవడం వల్ల%% కండరాల పెరుగుదల, వాటి మరమ్మతు, బరువు నిర్వహణ, రోగ నిరోధక వ్యవస్థ పనితీరు సాఫీగా ఉండటం మొదలైన ప్రయోజనాలు ఎన్నో సమకూరుతాయి. ప్రొ టీన్ల లోపాన్ని సరిదిద్దుకోవడానికి మాంసం, సముద్ర ఆహారం, గుడ్లు, పాల ఉత్పత్తులు, బీన్స్, పప్పుధాన్యాలు, గింజలు, విత్తనాలు, సోయా లాంటివి తీసుకోవాలని నిపుణులు సూచిస్తారు. కొంతమందికి మాత్రం ప్రొటీన్లు ఎక్కువగా ఉండే ఆహారం ఆరోగ్యానికి నష్టం కలిగిస్తుంది. కాబట్టి, ఇతర పోషకాల లాగే ప్రొటీన్లు కూడా మోతాదు మించకుండా తీసుకోవాలి. కొన్ని ప్రత్యేక ఆరోగ్య పరిస్థితుల్లో అయితే అధిక ప్రొటీన్లు కీడుచేస్తాయి. అధిక ప్రొటీన్లు ఉన్న ఆహార పదార్థాలు ఎవరికి సమస్యాత్మకమో తెలుసుకుందాం. కిడ్నీ వ్యాధిగ్రస్తులు: వీరిలో ప్రొటీన్లు శరీరంలో కలిసిపోయే (ప్రాసెసింగ్) ప్రక్రియ కష్టంగా ఉంటుంది. కాబట్టి, అధికంగా ప్రొటీన్లు తీసుకుంటే కిడ్నీలపై మరింత భారం పడుతుంది. సమస్య ముదురుతుంది. అధిక యూరిక్ ఆమ్లం : అధిక ప్రొటీన్లు ఉన్న ఆహారం, ప్రత్యేకించి రెడ్ మీట్, సముద్ర ఆహారం అధిక యూరిక్ ఆమ్లం సమస్యతో బాధపడేవారికి మరిన్ని సమస్యలు తెచ్చిపెడుతుంది. అధిక ప్రొటీన్లు శరీరంలో యూరిక్ ఆమ్లం స్థాయిలను పెంచుతాయి. దీంతో శరీరంలో గౌట్ (కీళ్లనొప్పులు), కిడ్నీల్లో రాళ్లు లాంటి సమస్యలు తలెత్తే ముప్పు ఉంది.కిడ్నీ సమస్యలు ఉన్న మధుమేహ రోగులు: మధుమేహ రోగుల్లో రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడానికి ప్రొటీన్లు అధికంగా ఉన్న ఆహారం దోహదపడొచ్చు. కానీ, వారికి ఏదైనా కిడ్నీ వ్యాధిగాని, నెఫ్రోపతీగానీ ఉంటే మాత్రం అధిక ప్రొటీన్లు ఉన్న ఆహారాలుహాని కలిగిస్తాయి. కాబట్టి, మీరేదైనా ఆరోగ్య సమస్యతో బాధపడుతుంటే, ప్రొటీన్లు ఎంత మోతాదులో తీసుకోవాలనే విషయంలో వైద్యుణ్ని గానీ, గుర్తింపు పొందిన పోషకాహార నిపుణుడిని (డైటీషియన్) గానీ సంప్రదించాలి. మీ ఆరోగ్య పరిస్థితులు, జీవనశైలిని బట్టి వాళ్లుమీకు అనుకూలమైన ఆహారవిధానాన్ని సూచిస్తారు. ప్రొటీన్లు మంచివని ఇష్టం వచ్చినంత తీసుకోకూడదని గుర్తుంచుకోవాలి.

ఆందోళన.. అనారోగ్యం!

కొందరిలో ఏ చిన్న వార్త విన్నా.. గుండె వేగంగా కొట్టుకుంటుంది. ఛాతీలో బిగుసుకుపోయినట్లు అనిపిస్తుంది. ఈ సమస్య.. దీర్ఘకాలంలో గుండెపోటుకు దారితీస్తుంది. ముఖ్యంగా పెరిమెనోపాజ్, మెనోపాజ్ దశల్లో ఉన్న మహిళల్లో.. దీర్ఘకాలిక ఒత్తిడి హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని గణనీయంగా పెంచుతున్నదని వైద్యులు హెచ్చరిస్తున్నారు. దీర్ఘకాలిక ఒత్తిడి, హార్మోన్లు, గుండె ఆరోగ్యం.. మహిళల జీవితాలతో లోతుగా ముడిపడి ఉంటాయనీ, నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలకే ప్రమాదమని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



దీర్ఘకాలికంగా ఒత్తిడికి గురికావడం వల్ల శరీరంలో కార్టిసాల్ హార్మోన్ స్థాయులు పెరుగుతాయి. ఈ ఒత్తిడి హార్మోన్ ఈస్ట్రోజెన్, ప్రొజెస్టిరాన్ ఉత్పత్తికి అంతరాయం కలిగిస్తుంది. అధిక కార్టిసాల్.. రక్త నాళాలను బిగుతుగా చేస్తుంది. రక్తంలో చక్కెరను పెంచుతుంది. అవయవాల చుట్టూ కొవ్వు పేరుకుపోవడాన్ని ప్రోత్సహిస్తుంది. ఇక ఒత్తిడి, అధిక రక్తపోటు.. గుండె లయను దెబ్బతీస్తుంది. ముఖ్యంగా మెనోపాజ్ దశలో హార్మోన్ల మార్పులు.. మహిళలను ఈ ప్రమాదానికి ఎక్కువగా గురి చేస్తాయి. అడ్రినలిన్, కార్టిసాల్ వంటి హార్మోన్లతో నిండిన మహిళల శరీరం.. నిరంతర రక్తపోటు, గుండె దడను పెంచుతుంది. దీర్ఘకాలంలో గుండెపోటుకు దారితీస్తుంది. కాబట్టి, ప్రమాదం తీవ్రం కాకముందే స్పందించాలి. గుండెపోటు సంకేతాలను గుర్తించాలి. అయితే, మహిళల్లో వచ్చే గుండెపోటు లక్షణాలు వేరుగా ఉంటాయి. పురుషుల్లో ఎక్కువగా కనిపించే 'క్లాసిక్' ఛాతీ నొప్పి.. వీరిలో కనిపించకపోవచ్చు. బదులుగా.. శ్వాస ఆడకపోవడం, తీవ్రమైన అలసట, వికారం, తల తిరగడం, దవడతోపాటు మెడ, వీపు పైభాగంలో అసౌకర్యంగా అనిపించడం, అజీర్ణం లాంటి లక్షణాలు కనిపిస్తాయి. ఈ సంకేతాలను కొందరు గ్యాస్ట్రిక్ సమస్యలు, తల తిరగడం లాంటి మామూలు సమస్యలుగానే భావిస్తారు. అయితే, ఈ సమస్యలు నిరంతరంగా, అసాధారణంగా అనిపిస్తే గుండె ప్రమాదంలో ఉన్నట్టే! ఇక ఈ సమస్యలకు నిద్ర లేమి, అధిక బరువు కూడా తోడైతే.. తీవ్రత మరింత పెరుగుతుంది. కాబట్టి.. ఇలాంటి సమస్యలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి. పెరిమెనోపాజ్, మెనోపాజ్ దశలో ఉన్న మహిళలు ముందస్తు స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలి. జీవనశైలిలో మార్పులతో సమస్యను చాలావరకూ తగ్గించుకోవచ్చు.

నమ్మకమైన పండు నిమ్మ



ప్రకృతి ప్రసాదించిన ప్రతి పండూ రుచికరమైనదే. ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలిగించే పండ్లను మన ఆహారంలో చేర్చుకోవడం తప్పనిసరి. అయితే, ఏదో ఒక్క పండు మాత్రమే మనకు అనేకమైన ప్రయోజనాలు చేకూరుస్తుందా? అంటే అవుననే చెప్పాలి. అమెరికాలోని విలియం పాటర్సన్ విశ్వవిద్యాలయం చేసిన అధ్యయనంలో ఓ పండు అన్ని ఆరోగ్య ప్రయోజనాల్లో ముందువరుసలో నిలిచింది. పరిశోధకులు తమ అధ్యయనంలో భాగంగా వివిధ రకాల పండ్ల పోషక విలువలు, క్యాలరీలను విశ్లేషించి ఈ అభిప్రాయానికి వచ్చారు.ఈ అధ్యయనంలో విటమిన్లు, ఫైబర్, ఫ్లేవనాయిడ్స్ లాంటి శక్తిమంతమైన యాంటి ఆక్సిడెంట్లతో నిమ్మకాయలు మొదటి స్థానంలో నిలిచాయి. ఇతర ఏ పండుతో పోల్చి చూసినా నిమ్మ మనకు ఎక్కువ ప్రయోజనం కలిగిస్తుందట! వంద క్యాలరీల మొత్తాన్ని తీసుకుంటే 41 ఆహార ఎంపికల్లో నిమ్మకాయ 100 శాతం వరకు పోషక అవసరాలను సంతృప్తి పరుస్తుందని అధ్యయనంలో తేలింది. నిండుగా పోషకాలు కలిగి ఉండే నిమ్మ రోగ నిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది. ఐరన్ వంటబట్టేలా చేస్తుంది. అరుగుదలకు సహాయకారిగా ఉంటుంది. మన రోజువారీ ఆహారాల్లో నిమ్మరసం తాగుతుండటం తరచుగా జరుగుతుండేదే. దీంతోపాటు సలాడ్లు, భోజనం, సూప్‌లలో కూడా నిమ్మరసం చిలకరించుకుంటే మంచిది. లెమన్ టీ, నిమ్మకాయ ముక్కలు, ఇతర పండ్ల ముక్కలను నీళ్లతో కలిపి చేసే ఇన్ఫ్యూషన్స్, లెమన్ ఐస్ క్యూబ్స్ కూడా మంచి ఆహార ఎంపికలే. యాంటి ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉండటం వల్ల గుండె సంబంధ వ్యాధులనూ నివారిస్తుంది. అంతేకాదు నిమ్మకే ప్రత్యేకమైన ఇంకో లక్షణం కూడా ఉంది. ఇది ఆమ్లత్వాన్ని కలిగి ఉంటుంది. కానీ, మన శరీరంలో క్షారతత్వానికి సంబంధించిన ఆల్కలైనైజింగ్ ప్రభావాన్ని చూపుతుంది. అలా శరీర పీహెచ్ స్థాయిలను సమతూకంలో ఉంచుతుంది. అధ్యయనం ప్రకారం, నిమ్మకాయ మొత్తం శరీర జీవక్రియలను మెరుగుపరుస్తుంది. పేగుల ఆరోగ్యానికి అండగా నిలుస్తుంది. నిమ్మలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. రోగ నిరోధక శక్తికి ఇదే కీలక పోషకం. పైగా నిమ్మలో ఉండే ఆమ్లం మన ఆరోగ్యానికి మిత్రుడిగా ఉంటుందే తప్ప శత్రువు కాదని పరిశోధకులు పేర్కొన్నారు. అలాగని ఎంత మంచిదైనా సరే పరగడు పునే నిమ్మరసం తాగకూడదు. ఇలా చేస్తే పండ్ల ఎనామెల్ దెబ్బతిం టుంది. పొట్ట సున్నితంగా ఉండేవారికి అసౌకర్యాన్ని కలగజేస్తుంది.

మొక్కజొన్న పీచును పడేయకండి..



మొక్క జొన్నలను చాలా మంది ఎంతో ఇష్టంగా తింటుంటారు. ఒకప్పుడు ఇవి కేవలం సీజన్‌లోనే అందుబాటులో ఉండేవి. కానీ ఇప్పుడు ప్రతి సీజన్‌లోనూ అందుబాటులో ఉంటున్నాయి. మొక్కజొన్నలను చాలా మంది ఉడకబెట్టి లేదా కాల్చి తింటారు. ఎలా తిన్నా కూడా ఇవి ఎంతో రుచిగా ఉంటాయి. అయితే మొక్కజొన్నలను ఒలిచిన తరువాత కంకులను పడేస్తారు. కానీ వాటికి ఉండే పీచు మనకు ఎంతగానో ఉపయోగపడుతుంది. అమెరికా, చైనా సంప్రదాయ వైద్య విధానంలో మొక్కజొన్న పీచును కూడా ఎక్కువగా ఉపయోగిస్తారు. ఇందులో అనేక పోషకాలతోపాటు ఔషధ విలువలు కూడా ఉంటాయి. మొక్క జొన్న పీచు వల్ల మనకు కలిగే లాభాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

ఆర్థరైటిస్ నొప్పులకు..: మొక్కజొన్న పీచులో అనేక రకాల యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ముఖ్యంగా ఫ్లేవనాయిడ్స్, ఫినోలిక్ సమ్మేళనాలు, స్టెరాల్స్, సాపోనిన్స్, అల్లన్‌టోయిన్, ఆల్కలాయిడ్స్ అధికంగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్ వల్ల శరీరానికి జరిగే నష్టాన్ని నివారిస్తాయి. కణాలు డ్యామేజ్ అవకుండా చూస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో గుండె జబ్బులు, డయాబెటిస్ రాకుండా చూసుకోవచ్చు. శరీరంలోని వాపులు సైతం తగ్గిపోతాయి. మొక్క జొన్న పీచులో ఉండే యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఆర్థరైటిస్ నొప్పుల నుంచి ఉపశమనాన్ని అందిస్తాయి. ఈ పీచులో ఉండే మెగ్నిషియం వాపులను, నొప్పులను తగ్గిస్తుంది. అందువల్ల ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది.

డయాబెటిస్ తగ్గేందుకు..: మొక్కజొన్న పీచు వల్ల షుగర్ లెవల్స్‌ను తగ్గించుకోవచ్చు. ఇన్సులిన్ ఉత్పత్తి పెరుగుతుంది. శరీరం ఇన్సులిన్‌ను సరిగ్గా ఉపయోగించుకుంటుంది. క్లోమ గ్రంథిలో డ్యామేజ్ అయిన బీటా కణాలు మరమ్మత్తులకు గురవుతాయి. దీంతో షుగర్ లెవల్స్ అదుపులోకి వస్తాయి. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాల ప్రకారం తరచూ మొక్కజొన్న పీచును తీసుకోవడం వల్ల డయాబెటిస్ నియంత్రణలో ఉంటుందని తేల్చారు. అయితే పీచును నేరుగా తినలేరు కనుక దీన్ని నీటిలో వేసి మరిగించి తాగాల్సి ఉంటుంది. ఈ పీచు సహజసిద్ధమైన డైయురెటిక్‌గా కూడా పనిచేస్తుంది. శరీరంలో అదనంగా ఉన్న ద్రవాలను బయటకు పంపుతుంది. దీంతో పాదాలు, చేతుల్లో ఉండే వాపులు తగ్గిపోతాయి. అలాగే బీపీ తగ్గుతుంది. హైబీపీ ఉన్నవారికి ఈ పీచు ఎంతో మేలు చేస్తుంది.

మూత్రాశయ ఇన్‌ఫెక్షన్లకు..: మొక్కజొన్న పీచు మూత్రాశయ ఇన్‌ఫెక్షన్లను సైతం తగ్గిస్తుంది. మూత్రాశయం, జననావయవాల దగ్గర బ్యాక్టీరియా, ఫంగస్ చేరకుండా చూస్తుంది. మూత్రం ధారాళంగా వచ్చేలా చేస్తుంది. శరీరంలోని వ్యర్థాలు పూర్తిగా బయటకు వెళ్లిపోతాయి. కిడ్నీ స్టోన్ల సమస్య ఉన్నవారు మొక్క జొన్న పీచు వేసి మరిగించిన నీళ్లను రోజూ తాగుతుంటే స్టోన్స్ కరిగిపోతాయి. మూత్రాశయ సంబంధ సమస్యలు ఉన్నవారికి కూడా ఈ కషాయం ఎంతగానో పనిచేస్తుంది.

కొలెస్ట్రాల్ అధికంగా ఉన్నవారు ఈ పీచును ఆహారంలో భాగం చేసుకుంటే మేలు జరుగుతుంది. దీని వల్ల చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) తగ్గి, మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) పెరుగుతుంది. ఫలితంగా గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. ఇలా మొక్కజొన్న పీచుతో అనేక లాభాలను పొందవచ్చు.

శనీశ్వర అనుగ్రహం పొందాలి !



శనిప్రభావం వల్ల మంచీచెడూ రెండూ జరుగుతాయి. శనీశ్వరుడి వల్ల మంచే ఎక్కువగా జరుగుతుంటుంది. అలాగే శనీశ్వరుడిని ఆరాధిస్తే పరిహారం కూడా అవుతుంది. అందుకే శని అని పిలువకూడదు... శనీశ్వరుడు అనే పిలవాలని అంటారు. ఎందుకంటే.. శనీశ్వరుడి ప్రభావం పద్దే వద్దు అనుకునే వారే అధికంగా ఉంటారు. ఏలినాటి శని, అష్టమ శని, అర్ధాష్టమ శని అనే ఈ పేర్లు వింటేనే చాలామంది వణికి పోతారు. కానీ శనీశ్వరుడు ఇచ్చే విశేషాలను గురించి తెలుసుకుంటే.. శనిప్రభావంతో ఏర్పడే నష్టాలను చూసి జడుసుకోము. శనీశ్వరుడిని ఆరాధిస్తాం. అదెలా గంటే? నీలాంజన సమాభాసం రవిపుత్రం యమాగ్రజం ఛాయా మార్తాండ సంభూతం తం నమామి శనైశ్చరం' అంటారు.నీలాం జనం– అంటే నల్లటి కాటుక రూపంలో ఉండే వాడని, రవిపుత్రం అంటే.. సూర్యుని పుత్రుడని, యమాగ్రజం–అంటే యమునికి సోదరుడని, ఛాయా మార్తాండ సంభూతం .ఛాయాదేవికి మార్తాండు డికి అంటే సూర్యునికి జన్మించిన వాడైన శనీశ్వరునికి నమస్కరిస్తున్నా నని అర్థం.ఈ శ్లోకాన్ని స్మరిస్తే శనీశ్వరుడు మిమ్మల్ని అనుగ్రహిస్తాడు. శనీశ్వరుడిని మనం ఎప్పుడు శని శని శని అని పిలవకూడదు. 'శనీశ్వరుడు' అని మాత్రమే అనాలి.ఈశ్వర శబ్దం ఎక్కడైతే ఎక్కువగా ఉందో అక్కడ ఐశ్వర్యం ఉంటుంది. శివుడిని ఈశ్వరుడు అంటాం. మహేశ్వరుడు అని కూడా అంటాం. అలాగే వేంకటేశ్వర స్వామి వారి పేరులో కూడా వెంకట ఈశ్వరుడు అని వుంది. ఈశ్వర శబ్దం ఉండబట్టే వెంకన్న కలియుగ దైవంగా మారాడు. కోరిన కోరికలు నెరవేరుస్తున్నాడు. అలాగే శనినామధేయంలోనూ ఈశ్వరుడు అనే శబ్దం రావడంతో శనీశ్వరుడు కూడా శివునిలా, వెంకటేశ్వరుడిలా మనల్ని అనుగ్రహిస్తా డని విశ్వాసం. శనీశ్వరు డంటే భయపడాల్సిన అవసరం లేదు.నవగ్రహాలను పూజించేటప్పుడు శనీశ్వరుడిని భక్తిగా నమస్కరిం చుకుంటే సరిపోతుంది. అలాగే ఆయనకు నీలం రంగు, నలుపు రంగు వస్త్రాలను ఎక్కువగా ధరించడం.. శనీశ్వరునికి ప్రీతికరమైన చిమ్మిలి...ని (నువ్వులు వేయించి ,బెల్లంతో కలిపి దంచిన ఆహార పదార్ధము ...అదే నువ్వుల పిండి ...దీనిని నాగుల చవితి రోజున కూడా తయారు చేస్తారు.. వేయించ కుండా తయారు చేస్తే ఎక్కువ కాలము నిల్వ వుండదు). నివేదనం చేయడం ద్వారా, శివారాధన చేయడం ద్వారా శనీశ్వరుని అనుగ్రహం పొందవచ్చు. తద్వారా శనిగ్రహ ప్రభావంతో ఏర్పడే దోషాలు.. యోగ ఫలితాలను ఇస్తాయి. శనీశ్వరుని ప్రభావంతో కొన్ని కష్టాలు కలిగినా.. ఆయనను పూజించడం, గౌరవించడం ద్వారా ఆయన అనుగ్రహం లభిస్తుంది.కానీ శనిప్రభావం రావాలని మనం కోరుకోవాలి. ఎందుకంటే శనీశ్వరుడు మిమ్మల్ని కొద్దిగా పీడించాడంటే దానికి వందరెట్లు యోగాన్ని, ఐశ్వర్యాన్ని కలిగించి వెళ్తాడు. శనీశ్వరుడి ప్రభావం వద్దనుకుంటే.. యోగం, ఐశ్వర్యం కూడా పద్దనుకోవాల్సిందే. శనీశ్వరుడిని చక్కగా నీలిరంగు పుష్పాలతో అలంకరణ చేయించి.. పూజించండి. శివారాధన చేయాలి. హనుమంతారాధన, అయ్యప్ప స్వామి ఆరాధన చేయడం ద్వారా శనీశ్వరుని అనుగ్రహం పొందవచ్చునని జ్యోతిష్య నిపుణులు సూచిస్తున్నారు.

ఆ మాత్రలు.. అసలే వద్దు!



గర్భ నిరోధక మాత్రలు తీసుకొనే మహిళల్లో క్రిప్టోజెనిక్ స్ట్రోక్స్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని తాజా పరిశోధన ఒకటి వెల్లడించింది. సింథటిక్ ఈస్ట్రోజన్, ఎథినిల్ ఈస్ట్రడియాల్, ప్రొజెస్టిరాన్ ఉండే ఈ మాత్రలు.. ఆడవాళ్ల ఆరోగ్యానికి ఏమాత్రం మంచిదికాదని సదరు సర్వే హెచ్చరించింది. మెదడుకు రక్త ప్రవాహం తగ్గడం వల్ల వచ్చే క్రిప్టోజెనిక్ స్ట్రోక్స్‌తోపాటు అనేక అనారోగ్య సమస్యలను తెచ్చిపెడుతుందని చెబుతున్నది. 'యూరోపియన్ స్ట్రోక్ ఆర్గనైజేషన్'లో ఈ సర్వేకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. 18 నుంచి 49 ఏళ్ల వయసు మహిళల్లో క్రిప్టోజెనిక్ స్ట్రోక్స్ రావడానికి గల కారణాలపై యూరోపియన్ యూనియన్‌కు చెందిన పరిశోధకులు ప్రత్యేక సర్వే నిర్వహించారు. ఇందులో 13 వేర్వేరు యూరోపియన్ దేశాల నుంచి క్రిప్టోజెనిక్ ఇస్కిమిక్ స్ట్రోక్ ఉన్న 608 మంది రోగులు పాల్గొన్నారు. వారి హెల్త్ ట్రాక్‌ను క్షుణ్నంగా పరిశీలించిన అధ్యయనకారులు.. మిగతా వారితో పోలిస్తే గర్భ నిరోధక మాత్రలు వాడిన మహిళలకు క్రిప్టోజెనిక్ స్ట్రోక్ వచ్చే అవకాశం మూడురెట్లు ఎక్కువగా ఉన్నట్టు గుర్తించారు. ఇక గర్భధారణ నివారణకు మాత్రలు తీసుకోవడం కేవలం తాత్కాలిక పద్ధతి మాత్రమేననీ, అయినా కొందరు వీటిని తరచుగా తీసుకుంటున్నారని వారు వెల్లడించారు. ఫలితంగా మహిళల్లో అనేక రకాల సైడ్ ఎఫెక్ట్స్ వస్తున్నాయని చెబుతున్నారు. ఈ మాత్రలు మహిళల శరీర పనితీరును తీవ్రంగా ప్రభావితం చేస్తాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. వీటిని తీసుకున్న తర్వాత కొందరిలో తీవ్రమైన ఒత్తిడి కనిపిస్తుంది. వికారం, తలనొప్పి లాంటి సమస్యలు వేధిస్తాయి. హార్మోన్లలో అసమానతలు ఏర్పడి.. రుతుక్రమంలోనూ మార్పులు వస్తాయి. అధిక రక్తస్రావం, ఎక్కువ రోజులపాటు రుతుస్రావం లాంటి సమస్యలు ఏర్పడుతాయి. ఇక వీటిని ఎక్కువగా తీసుకుంటే.. భవిష్యత్తులో పిల్లలు పుట్టే అవకాశం లేకుండాపోయే ప్రమాదం కూడా ఉందని అధ్యయనకారులు హెచ్చరిస్తున్నారు. కాబట్టి, ఈ మాత్రలను తీసుకోవడం వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి తెలుసుకున్న తర్వాతే.. వీటిని వాడాలని అంటున్నారు.

డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలి..

వరంగల్ సీపీ ఎన్. శ్వేత





సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

వరంగల్‌లోని కాకతీయ వైద్య కళాశాల వార్షికోత్సవాలు 'ఉత్కర్ష్–2026'లో భాగంగా నవంబర్ 11 నుంచి 17వ తేదీ వరకు నిర్వహిస్తున్న కార్యక్ర మాల్లో భాగంగా, నశా ముక్త్ భారత్ అభియాన్‌పై ప్రజల్లో అవగాహన కల్పించేం దుకు బుధవారం కళాశాల విద్యార్థు లు హెల్త్ రన్, హెల్త్ వాక్ నిర్వహించారు. బుధవారం ఉదయం 6:30 గంటలకు కాకతీయ వైద్య కళాశాల నుంచి హనుమకొండ పోలీస్ హెడ్‌క్వార్టర్స్ వరకు నిర్వహిం చిన ఈ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడు తూ, తెలంగాణ రాష్ట్రంలో ప్రముఖ విద్యాసంస్థగా గుర్తింపు పొందిన కాకతీయ వైద్య కళా శాల విద్యార్థుల ద్వారా డ్రగ్స్ వ్యతిరేక సందేశం సమాజం లోని అన్ని వర్గాలకు, ముఖ్యం గా యువతకు చేరడం అభినం దనీయమన్నారు. మాదకద్ర వ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో యువత చురుకైన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.మాదకద్రవ్యా ల నిర్మూలన అనేది ఒక్క పోలీసు శాఖ బాధ్యత మాత్ర మే కాదని, సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు వచ్చి ఈ ఉద్యమంలో భాగ స్వాములు కావాలని సూచిం చారు.

అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం సీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన హెల్త్ రన్, హెల్త్ వాక్ కాకతీయ వైద్య కళాశాల నుంచి పోలీస్ హెడ్‌క్వార్టర్స్ వరకు కొనసా గింది. మార్గమధ్యంలోని సీపీఓ జంక్షన్‌లో వైద్య కళాశాల విద్యార్థులు నాటక, నృత్య ప్రదర్శనల ద్వారా మాదకద్ర వ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు వివరిం చారు. అనంతరం పోలీస్ హెడ్‌క్వార్టర్స్ పరేడ్ గ్రౌండ్‌లో పెద్ద సంఖ్యలో పాల్గొన్న విద్యార్థులు 'సే నో టు డ్రగ్స్' నినాదంతో మానవహారం ఏర్పాటు చేసి, డ్రగ్స్‌కు వ్యతిరేకంగా తమ ఐక్యతను, సంకల్పాన్ని చాటారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ ధార కవిత, వరంగల్ ఇన్‌చార్జి ఏసీపీ నరసింహా రావు,హనుమకొండ, మట్టెవాడ ఇన్‌స్పెక్టర్లు మచ్చ శివకుమార్, కర్ణాకర్, డ్రగ్ కంట్రోల్ టీమ్ ఇన్‌స్పెక్టర్ సాయిరమణ, కాకతీయ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.మోహన్ దాస్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ప్రవీణ్, హెల్త్ రన్ కోఆర్డినేటర్లు షణ్ముఖ్, వసంత్, కాకతీయ వైద్య కళాశాల, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థులు కలిపి సుమారు 600 మంది పాల్గొన్నారు.

మతసామరస్యం, విద్యాభివృద్ధికి మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు చిరస్మరణీయం : ఎమ్మెల్యే నాయిని



సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి, స్వాతంత్ర్య సమర యోధుడు, గొప్ప విద్యా వేత్త మౌలానా అబుల్ కలాం ఆజాద్.. దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. జాతీయ విద్యా దినోత్సవం, మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వ ర్యంలో హనుమకొండ జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాల యంలో నిర్వహించిన జయంతి వేడుకలకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ ల తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా అబుల్ కలాం ఆజాద్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు అనంతరం ఎమ్మె ల్యే నాయిని మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించడంతో పాటు, స్వతంత్ర భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రిగా విద్యా రంగ అభివృద్ధికి మౌలానా అబుల్ కలాం ఆజాద్ విశేష కృషి చేశారని కొని యాడారు.

కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కూడా ఆయన అందించిన సేవలు, దేశ ఐక్యత కోసం చేసిన కృషి ఎప్పటికీ గుర్తుండిపోతాయని పేర్కొన్నా రు.ముఖ్యంగా మతసామర స్యం, సమానత్వం, సోదర భావం వంటి విలువలను సమాజంలో బలోపేతం చేయడంలో ఆజాద్ ఆలోచ నలు నేటికీ ఎంతో ప్రాధాన్యత కలిగి ఉన్నాయని అన్నారు. ఆయన ఆశయాల ను, దేశం కోసం చేసిన సేవలను నేటి తరానికి తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పేర్కొ న్నారు. ఆయన జయం తిని ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించడంతో పాటు, ఆయన స్ఫూర్తితో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్ర మంలో అదనపు కలెక్టర్ రవి, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాస్, మైనారిటీ సెల్ చైర్మన్ బాబా భాయ్, మైనారిటీ నాయకులు ఇస్మా యిల్,అజీజ్ ఉల్లా, అబూబ కర్, మాజీ కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, పోతుల శ్రీమాన్ నారాయణ తదితరు లు పాల్గొన్నారు.

ఘనంగా దేశిని చిన్న మల్లయ్య గౌడ్ 9వ వర్ధంతి వేడుకలు..

టి.సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి మంథని రూరల్

పెద్దపల్లి జిల్లా మంథని కీర్తిశేషులు దివంగత నేత దేశిని చిన్న మల్లయ్య గౌడ్, మాజీ శాసనసభ్యులు యొక్క తొమ్మిదవ వర్ధంతి సందర్భంగా బుధవారం మంథని రేణుక ఎల్లమ్మ సమీపంలో గల గౌడ సంఘం కార్యాలయంలో గౌడ సంఘం మంథని అధ్యక్షులు మాచిడి వీర శంకర్ గౌడ్ మరియు వారి పాలకవర్గ సభ్యుల ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు..

ఈ సందర్భంగా వారిగురించి మాట్లాడుతూ ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ చట్టసభలో గీతా కార్మికుల హక్కులకై సంక్షేమం కొరకు గీతా కార్మికులకు చేసిన సేవలను కొనియాడుతూ ఆయన



ఆశయాలను కొనసాగిస్తామని తెలియజేస్తూ కీర్తిశేషులు దేశిని చిన్నమల్లయ్య ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో గీత పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

మాదిగ బంధువుల గడప గడపకు సంఘ పరిచయం



యాదవరావు ప్రత్యక్ష సాక్షి పోతంగల్

నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రంలో ఎస్సీ ఎస్సీ కాలనీలో మాదిగ జాతి చైతన్యం కోసం, సామాజిక అంధకారం నుంచి బయటపడేందుకు 'మాదిగ జాగృతి సంఘం' ముందుకు వచ్చింది. మాదిగ బంధువుల గడప గడపకు సంఘ పరిచయం అనే నినాదంతో ప్రచార కరపత్రాలను విడుదల చేసింది. జై భీం... జై జంబవంతం... జై మహారాజ్.. అంటూ సాగిన ఈ కరపత్రంలో మాదిగ జాతి మూలాలు, వారసత్వం, చరిత్రను వివరించారు. నా జన్మ, నా వారసత్వం, నా మూలం ఎక్కడ..నా పూర్వీకులు ఎవరు.. నా బలం ఎంత, నా బలగం ఎంత..నేనెందుకు ప్రస్తుతం ఇట్లా అయ్యాను.. అనే ప్రశ్నలతో మాదిగ జాతి తనకు తాను ఆలోచించుకోవాలని, ప్రశ్నించుకోవాలని, సమాధానం తెచ్చుకోవాలని కరపత్రంలో పిలుపునిచ్చారు. మనకు గురువు లేడు, దారి లేదు, గమ్యం లేదు, ఓ మార్గదాత లేడు, ఓ నాయకుడు లేడు, చివరికి మనకంటూ ఓ బలమైన, నిర్మాణాత్మకమైన ఓ కుల సంఘం కూడా లేదు. అందుకే మనం 'సామాజిక అంధకారం' లో ఉన్నామని పేర్కొన్నారు. అందుకే ఇప్పుడు యుద్ధ ప్రాతిపదికన ఈ జాతికి మనోనేత్రాన్ని తెరిపించడానికి ఓ సంఘం కావాలని, ఆ సంఘమే మాదిగ జాగృతి సంఘం అని తెలిపారు.మన జాతి 'మాదిగ జానపదం' లో (జాంబవ శాస్త్రం పురాణం) చెప్పినట్లుగా శివుడికే జ్ఞానం నేర్పిన స్వయంభువుడు, మూల పురుషుడు, లోకానికి ఆదిదేవుడు, దేవదేవుడైన 'ఆదిజాంబవ మహారాజ్' అని, ఆయన బిడ్డలే మాదిగలని కరపత్రంలో వివరించారు. ఈ భారతదేశం అసలు పేరు జంబూద్వీపం అని, ఈ దేశానికి మొట్ట మొదటి రాజు ఈ జంబూద్వీప అఖండ దేశాన్ని నడిపించిన ఆలోచనాకర్త ఈ దేశానికి మొట్టమొదటి రాజు ఆది జాంబవ మహారాజ్ అని పేర్కొన్నారు.ఈ లోకానికి ఆదిపురుషులే నేటి 'చమార్' మాదిగలు అని, ఆ జాంబవ జాతి వారసులే నేను అని, ఇనుమును కరగదోసి, వేల సంవత్సరాల క్రితమే నిప్పును కనిపెట్టి, ఇనుమును కరిగించి, నాగలి ని తయారు చేసి, వైరువులు తయారు చేసి, పంటలు పండించి, లోకానికి అన్నం పెట్టి, నాగరికతను నేర్పించి జ్ఞానాన్ని ఇచ్చి మనుషుల యుద్ధ వీరులుగా నిలిచిన వారే ఈ జాంబవ జాతి మాదిగలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ శివ శంకర్, బాగేందర్ మహారాజ్, సంతోష్ మహారాజ్, కోటగిరి గ్రామ మాదిగ బిడ్డలు తదితరులు పాల్గొన్నారు.

మంథని మార్కెట్ పనులు శరవేగంగా నడుస్తున్న చుట్టూ ఎలాంటి రక్షణ లేకుండా పనులు కొనసాగిస్తున్న కాంట్రాక్టర్..



టి.సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి మంథని రూరల్

పెద్దపల్లి జిల్లా మంథని కూరగాయల మార్కెట్ శంకుస్థాపన చేసి 20 నెలలు అవుతున్న మున్సిపల్ పాలకవర్గం లేట్ అయినా లేటెస్ట్ గా చేస్తామని చెప్పినట్లే రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మార్కెట్ పనులు అయితే శిరవేగంగా నడుస్తా ఉ న్నాయి..

ఈ నేపథ్యంలో నాలుగు రోజుల నుంచి కొనసాగుతున్న పనులు బుధవారం వరకు కూడా చుట్టూ ఎలాంటి రక్షణ లేకుండా మార్కెట్ అండర్ గ్రౌండ్ నిమిత్తం భారీ వెడల్పుతో సొరంగం తీస్తున్న మధ్యలో అలానే కరెంటు తంబాలు వదిలివేశారు.. చుట్టూ ఎలాంటి రక్షణ కాంపౌండ్ లేదు అక్కడ సెక్యూరిటీగా కాంట్రాక్టు సంబంధించిన మున్సిపల్ వాళ్ళయినా ఒక మనిషి కూడా సెక్యూరిటీ లేదు స్తంభాల పక్కనుంచి చిన్నచిన్నగా వాటర్ వస్తుంది.. తడిచి తడిచి కూలే ప్రమాదం ఉంది అలానే రోడ్డు పక్కన నుంచి బాటసారిలు బైక్ ల ద్వారా వెళుతున్న జనాలు ఏమాత్రం కాలుజారిన లోయలో పడి భారీ ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది కనుక త్వరగా సమస్యను గమనించి కాంట్రాక్టు మరియు సంబంధించిన అధికారులను రక్షణ కల్పించాలని స్థానిక ప్రజలు వేడుకుంటున్నారు.

నాగులమ్మ ఆలయంలో సుబ్రహ్మణ్య స్వామి, పంచముఖ నాగదేవత విగ్రహాల ప్రతిష్ఠ..



టి సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి మంథని రూరల్

పెద్దపెల్లి జిల్లా మంథని మున్సిపల్ ఆరో వార్డు బోయినపేట నాగులమ్మ దేవాలయంలో సుబ్రహ్మణ్య స్వామి, పంచముఖ నాగదేవత విగ్రహాలను దాతలు అధిమూలం శ్రీకాంత్, ఉమారాణి దంపతులు (హైదరాబాద్) వారి ఆధ్వర్యంలో బుధవారం ప్రతిష్ఠించారు. ఈ పూజా కార్యక్రమాన్ని స్థానిక మియాపురం భద్రయ్య, గురు స్వామి మరియు విష్ణు పూజారుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, ప్రతిష్ఠాపన కార్యక్రమాలు యాగాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగదేవత ఆలయ కమిటీ సభ్యులు గంట బాలయ్య,అట్టెం రాజు, కడియాల శంకర్, మోసం శంకర్, స్థానిక కౌన్సిలర్ పోతరవేని శ్రీలత, క్రాంతి, మాజీ కౌన్సిలర్ నక్క నాగేంద్ర శంకర్, తదితరులు పాల్గొన్నారు. గ్రామానికి చెందిన మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

రాష్ట్రస్థాయి శిక్షణలో పాల్గొన్న గుంజపడుగు సర్పంచ్ సంధ్య

టి సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి మంథని రూరల్

తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మహిళా ప్రజాప్రతినిధుల నాయకత్వ సామర్థ్యాన్ని పెంపొందించేందుకు హైదరాబాద్‌లోని డాక్టర్ ఎం.సి.ఆర్. హెచ్.ఆర్.డి.ఐ.లో నవంబర్ 10 నుంచి 12వ తేదీ వరకు మూడు రోజుల రాష్ట్రస్థాయి శిక్షణ కార్యక్రమంలో గుంజపడుగు సర్పంచ్ దండెవేనా సంధ్య బానేష్ కు అరుదైన అవకాశం లభించింది.

ఈ ప్రతిష్ఠాత్మక శిక్షణ కార్యక్రమానికి పెద్దపల్లి జిల్లా నుంచి కేవలం ఇద్దరు మహిళా సర్పంచులు మాత్రమే ఎంపిక కాగా, వారిలో మంథని మండలం గుంజపడుగు గ్రామానికి చెందిన సర్పంచ్ దండెవేన సంధ్య బానేష్ ఉండటం విశేషం. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,పాల్గొని మహిళా ప్రజాప్రతినిధులకు దిశానిర్దేశం చేశారు. ఈ శిక్షణలో భాగంగా గ్రామసభ నిర్వహణ, సమాచార హక్కు చట్టం, గ్రామపంచాయతీ పరిపాలన, మహిళా ప్రజాప్రతినిధుల హక్కులు, బాధ్యతలు, గ్రామాభివృద్ధి ప్రణాళికలు మరియు ప్రభుత్వ పథకాల అమలుపై అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా గుంజపడుగు గ్రామ సర్పంచ్ దండెవేన సంధ్య బానేష్ మాట్లాడుతూ "మహిళా ప్రజాప్రతినిధులకు ఇలాంటి ప్రతిష్ఠాత్మక రాష్ట్రస్థాయి శిక్షణలో పాల్గొనే



గొప్ప అవకాశాన్ని కల్పించడం ఎంతో సంతోషంగా ఉంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సమక్షంలో ఈ కార్యక్రమంలో పాల్గొనడం మాకు మరింత ప్రోత్సాహాన్ని ఇచ్చింది. మహిళా సర్పంచులుగా గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమం, పారదర్శకమైన పరిపాలనలో మరింత బాధ్యతాయుతంగా పనిచేయడానికి ఈ శిక్షణ ఎంతగానో ఉ పయోగపడుతుంది. మాకు ఇంతటి గొప్ప అవకాశాన్ని కల్పించిన మంథని నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,అలాగే సహకరించిన పెద్దపల్లి జిల్లా అధికారులకు, మంథని మండల అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ శిక్షణ ద్వారా పొందిన జ్ఞానం, అనుభవాన్ని గుంజపడుగు గ్రామ అభివృద్ధికి ఉపయోగిస్తూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడమే తన లక్ష్యమని ఆమె పేర్కొన్నారు.

మందిర నిర్మాణానికి విరాళం అందించిన కర్నాల నర్సయ్య స్వరూప దంపతులు..

డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్

జగిత్యాల జిల్లామెట్‌పల్లిపట్టణంలోబుధవారంస్వర్గీయ శ్రీ కర్నాల లక్ష్మణ్ శ్రీమతి నర్సమ్మ గార్ల జ్ఞాపకార్థం వారి కుమారులు శ్రీ కర్నాల లక్ష్మీనారాయణ శ్రీమతి లికిత యూఎస్ఏ శ్రీ కర్నాల నర్సయ్య శ్రీమతి స్వరూప దంపతులు అక్షరాల యాభై వేల ఒక వంద పదహారు రూపాయలు 50,116 విరాళంగా ఇచ్చి శ్రీ శివ భక్త మార్కండేయ మందిర పునర్నిర్మాణంలో రాజపోషకులుగా సభ్యత్వం తీసుకోవడం జరిగింది. పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు ద్యావనపల్లి రాజారాం ాట్లాడు వీరికి వీరి కుటుంబ సభ్యులకు శ్రీ శివభక్త మార్కండేయ స్వామి శ్రీ శక్తి గణపతి శ్రీ వల్లి దేవసేనా సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి అనుగ్రహం ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నాము ఆకాంక్షించారుహొఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు ద్యావనపల్లి రాజారాం ఉపాధ్యక్షులు సంకు ఆనంద్ అన్నం



నాగరాజు సహాయ కార్యదర్శి నడికట్ల సత్యనారాయణ ప్రచార కార్యదర్శి ద్యావనపల్లి గణేష్ సాంస్కృతిక కార్యదర్శి వాసాల నరేష్ దేవాలయ కమిటీ సభ్యులు చింతల నారాయణ అడెపు శివాజీ కట్కం గంగారాం హొపసునూరి వివేకానంద్ వుషాకోళ్ల ప్రసాద్‌హొఅరిచేర్ల రాములు దాసరి ప్రసాద్ సామల్ల దయానంద్‌హొహొవంగరి ద్విజేంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి రైతు మృతి..

యాదవరావు ప్రత్యక్ష సాక్షి పోతంగల్

నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలం ఎత్తొండా గ్రామంలో భార్యతో డబ్బుల విషయంలో జరిగిన గొడవ మనసులో పెట్టుకుని పురుగుల మందు సేవించిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఎత్తొండా గ్రామానికి చెందిన అగ్గ శంకర్ (41), వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గత కొంతకాలంగా మద్యానికి బానిసై డబ్బుల విషయంలో భార్య సుమలత (40) తో తరచుగా గొడవ పడుతున్నాడు.

ఈ నెల 8వ తేదీ ఉదయం 11 గంటలకు మద్యం సేవించి ఇంటికి వచ్చి డబ్బులు ఇవ్వమని గొడవ పడగా, డబ్బులు లేవని భార్య చెప్పింది. అదే రోజు మధ్యాహ్నం భార్య పనికి వెళ్లి సాయంత్రం 6 గంటలకు ఇంటికి తిరిగి వచ్చేసరికి శంకర్ గుర్తుతెలియని పురుగుల మందు సేవించి అపస్మారక స్థితిలో ఉన్నాడు. వెంటనే కుటుంబ సభ్యులు అతన్ని బోధన్ ప్రభుత్వ ఆసుపత్రికి, అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఈ నెల 9వ తేదీ సాయంత్రం 6:40 గంటలకు మృతి చెందాడు. మృతుడి భార్య సుమలత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

printed,published and owned by Kandukuri Parameshwar Rao, printed at Rimsha printers,. H .no 5-16/1, Algunoor,Mandal Thimmapur, Dist Karimnagar (TS) place of Publication H.NO.1-2-31/4/B/1 krishna nagar jagital dist(TS).cell no.99892 88546, Editor K.Parameshwar rao. RNI No.APTEL/2011/38267. kprao1961@gmail.com